# నేను.. ఆమె.. ఒక చలిరాత్రి

అవధానుల సుధాకర రావు

నెల రోజుల శెలవు తర్వాత, నేను ఇటీవలే 'ద్యూటీ'లో 'జాయినై'నప్పట్నుంచీ, నాకు ఇంటిమీద ధ్యాస మరింత ఎక్కువయింది. మా 'కొలీగ్స్' చేస్తున్న ఆరోపణలో నిజం లేకపోలేదు. అందుకు వాళ్ళకి దొరికిన ఆధారమేమిటంటే–ఇది వరకట్లా నేను వాళ్ళతో విశేషాలు ముచ్చటించకపోవడం. తీరిక దొరికినప్పుడల్లా 'ఫోనం' దుకొని, శ్రీమతితో సంభాషణలో మునిగి, తేలడం వాళ్ళకి వింతగానూ వుందట.

"ఏంటోయ్ నీ సంగతి? కొత్త పెళ్ళికొడుకులా ఈ పోకడలేంటి?" అనడుగుతున్నారు. "కొత్తదనమే మరి. కొడుకు పుట్టిన ఆనందం. అబ్బో...ఏం చెప్పను? ఆరేళ్ళ తపస్సు తర్వాత, అపురూపంగా తండ్రినైన సంబరం" నాకు నేనే, లోలోపల సమాధానం చెప్పుకున్నాను గర్వంగా.

రోజూ మధ్యాహ్నం 'లంచ్' విరామ సమయంలో, మా ఇంటికి రింగ్ చేసి తేలిగ్గా మాట్లాడుతుంటాను బాబు ప్రతిచర్య, కదలికని శ్రీమతి చేత 'ఫోన్'లో చెప్పించుకుని, విని, ఆనందించడం అలవాటుగా మారింది. ఎప్పట్లాగే ఆరోజు కూడా ఫోన్ చేశాను.

'హాయ్ విజ్జీ' అన్నాను. అవతలివైపు ఫోన్ రిసీవ్ చేసుకోగానే.

"సారీ...రాంగ్ నెంబర్"

"రాంగ్ నెంబర్ కాదు, రాంగ్ స్టెప్పక్కూడా చోటులేదోయ్ మన జీవితంలో! ఏమనుకున్నావు నీ మొగుడంటే...? నివ్వు.."అన్నాను అతిశయంగా.

"అలాగా!పాపం...తప్పంటే ఏమిటో కూడా తెలీదు కదూ మీకు?" "అవును" స్థిరంగా అన్నాను. "మరి, మీకు ఉత్తరం రాసిన 'ఆమె' సంగతేమిటో?" ప్రశ్నించింది విజయ. నేను తుళ్ళిపడ్డాను. మనసు 'థ్రిల్' ఫీలయింది.

"ఏంటి..? నాకు ఉత్తరం వచ్చిందా? 'ఆమె' దగ్గర్నుంచా?" ఉద్వేగంగా, సంభ్రమంగా అడిగాను. "అవును. దాన్ని నేను చదివేను కూడా.." "వెరిగుడ్! ప్లీజ్..ఏం రాసిందో చెప్పవూ..?" ఆత్రంగా, బతిమాలుతూ అడిగేను, విజయని.

"ఊరికే అన్నానండీ. నేనసలు 'ఓపెన్' చెయ్యలేదు.." చెప్పింది.

"పెళ్లామంటే మవ్వేనోయ్.."కినుకగా అన్నాను.

"లేకపోతే ఏంటి? అసలు ఏమనాలి నిన్ను? ఆ...?మొగుడికి పరాయి ఆడదాని దగ్గర్నుంచి ఉత్తరం వస్తే, ఇలా నింపాదిగా ఉంటారా, ఎవరైనా?" అన్నాను.

"ఎందుక్కంగారుపడాలి నేను? మా ఆయన మీద నాకు పూర్తి నమ్మకం వుంది..." చెప్పింది విజయ.

"సంతోషించాంలే? ఇంతకూ మా వారసుడేం చేస్తున్నాడో చెప్పలేదు" అసలు విషయం అడిగేను.

"వారసుడు! ఆ వారంరోజుల వయసు లేని పసికందు మీద ఎంత ప్రేమ? ఆ చిన్ని ప్రాణిమీద అంత మమకారం ఎందుకో?"

"అదే సృష్టి వింత. మన ప్రేమానురాగాలకి ప్రతిబింబం కదా! అందుకే, ఆ పసికూనపై నా కంత ఇది"

"సరే, సార్! ఇప్పుడే మన చిన్న దొరగారు బొజ్జనిండా పాలు సేవించి, పవళింపు సేవలోకి జారిపోయారు.."

"ఓ.కే. విజ్జీ! ఉంటాను బై..."అంటూ ఫోన్ పెట్టేశాను. వెంటనే నా ఆలోచనలు 'ఆమె' మీదకు మళ్ళాయి. ఆమెని గుర్తు చేసుకోవడమే ఓ తియ్యని అనుభూతి. అందగత్తె..అని ఒక్క మాటలో చెబితే సరిపోదేమో! ఓ గొప్ప ఆకర్షణ, చక్కటి శరీర సౌష్టవం కలిగి వున్న ఆమెతో నేను ఒక రాత్రంతా గడిపాను. అది మామూలు విషయం కాదు. ఆ అవకాశం అందరికీ దొరకదు. అందుకే, నేనదృష్టవంతుణ్ణని చెప్పుకుంటాను.

ఆ సాయంత్రం ఆరు గంటకి యిల్లు చేరుకున్నాను. 'ఫ్రెష్'గా స్నానం చేసి, కాసేపు బాబుని, భార్యని ముద్దులాడేను. బయట సన్నగా వర్షం ప్రారంభమయింది. విజయ, నేను 'సిటౌట్'లో ఎదురెదురు కుర్చీల్లో కూర్చుని, వేడి, వేడి 'టీ' సిప్ చేస్తున్నాం.

"మైడియర్ శ్రీవారూ! 'ఆమె' దగ్గర్నుంచి మీ కొచ్చిన ప్రేమలేఖ ఇదిగోండి. చదివి, ఆనందంలో మునకలేయండి.." అంటూ కవరు నాకివ్వబోయింది విజయ.

"అదేం కుదర్దు, ప్రియురాలు రాసిన ప్రేమలేఖని పెళ్ళాం చేత చదివించుకుంటే మరింత 'స్వీట్'గా వుంటుందట. కానివ్వు..." అన్నాను, సరదాగా ఆమెని ఉడికించాలని. విజయ మారు మాట్లాడక, ఉత్తరంపైకి చదవసాగింది.

"నా హృదయాన్ని దోచిన, ప్రియమైన మీకు! అనేక నమస్కారాలతో, ఆమె రాస్తున్న ఉత్తరం.."

"ఆహా! బిగినింగే అద్దిరిపోయిందోయ్! మిగతా ఉత్తరం ఇంకెంత మోతగా, మత్తుగా వుంటుందో. ప్రొసీడ్..." ఉత్సాహంగా అన్నాను.

విజయ చదువుతోంది "మైడియర్ సర్! మీరెంత మంచివారు! మీ పరిచయం నేనెప్పటికీ మర్చిపోలేను. ఎంతో అపురూపంగా, నా జ్ఞాపకాల్లో పదిలపర్చుకుంటాను..."

"నిజం విజ్జీ! ఆమె పట్ల నేనూ అదే అభిప్రాయంతో ఉన్నాను. ముఖ్యంగా, హోటల్ గదిలో మేం గడిపిన ఆ చలిరాత్రి గురించి చెప్పాలంటే 'ఓహ్..లవ్లీ! ఫెంటాస్టిక్...

తొందరగా చదూ! ఆ సంగతులేమన్నా రాసిందేమో..." మా ఆవిడలోని 'ఉడుకుమోత్తనాన్ని' బయటకు లాగాలని



నా ఆరాటం.

విజయ ఉత్తరం చదవడం కొనసాగింది– "నా[illegible]రించి, మనం గడిపిన ఆ రాత్రి గురించి మీరు మీ ఆవిడకు చెప్తారా? ఆమెకి తెలిస్తే లేనిపోని గొడవనుకుంటే– ఊరుకోండి..." విజయ చదవడం ఆపి, ఓమారు నాకేసి చూసి, మళ్ళీ ప్రారంభించింది.

"మగవాళ్ళ మీద నాకు ఏమాత్రం మంచి అభిప్రాయం ఉండేది కాదు. అందుకు మినహాయింపుగా మీరు తారసపడ్డారు.

ఇప్పటికి శలవు.

నన్ను గుర్తుంచుకుంటే ధన్యురాలిని.

– ఆమె"

విజయ ఆరాధనగా నా దగ్గరకొచ్చి, మెడ చుట్టూ చేతులేసి, మృదువుగా బుగ్గపై ముద్దుపెట్టి– "నాకు తెలీకుండా ఈ ఘనకార్యం ఎప్పుడు చేశారు, సార్?" అనడిగింది.

"అసలు దీనికంతా కారణం నువ్వే కదూ.." అన్నాను. చిన్న పిల్లాడ్లా అలక నటిస్తూ, బుంగమూతితో.

అయితే అదేంటో నేను తెలుసుకోవాల్సిందే. ప్లీజ్... నన్ను 'ఫ్లాష్‌బాక్'లోకి తీసుకెళ్ళరూ?

ఆమె ఆ మాట ఎప్పుడంటుందాని ఎదురు చూస్తున్న నేను వెంటనే పదిరోజుల వెనక్కు వెళ్ళాను.

రొమాంటిక్ రంగీలా– రెండుసార్లు చూసేను అప్పటికీ. అయినా మళ్ళీ చూడొచ్చు. వెంటనే బయల్దేరాను. 'హౌస్‌ఫుల్' బోర్డు కనిపించేసరికి– బోల్డంత నిరాశపడ్డాను. ఆ సినిమా చూడ్డం కోసం మనసప్పటికే 'ప్రిపేరై' పోయింది.

అప్పుడు నేను శెలవులో ఉన్నాను. విజయకు నెలలు నిండేయి. తన గర్భంలో పరిపూర్ణాకృతి దాల్చిన మా 'ప్రేమఫలం'– నేడో, రేపో మా చేతుల్లోకి రావడానికి సిద్ధంగా వుంది. మాది ప్రేమ వివాహం. మేం అమ్మా, నాన్నలం కాబోయే ఈ శుభసమయం వెనుక–ఆరేళ్ళ ఆరాటం వుంది. విజయని ఎంతో అపురూపంగా చూసుకో సాగేను. ఏ విషయంలోనైనా సరే, నేను ఆమె యిష్టాయిష్టాల ప్రకారం నడచుకోవడానికే ఇష్టపడతాను.

'డెలివరీ' ఎక్కడ? అనే సమస్యొచ్చింది. 'మిమ్మల్ని విడిచి వెళ్ళాలంటే..'బెంగగా అంది విజయ, వాళ్ళనాన్న రాసిన ఉత్తరం చూసి.

'ఓకే! అక్కడికే వెళ్ళాలని 'రూలేం'లేదు ఇదే నీ పుట్టిల్లనుకో' అంటూ, అన్నీ నేనే చూసుకోసాగేను. ఆ అనుభూతి నాకెంతో తృప్తిగా వుంది.

భార్య భర్తకి సేవలు చేయడం–సహజం, సర్వసాధారణం. కాని, ఇలాంటి తరుణంలో, కడుపులో తన ప్రతిబింబాన్ని మోసే భార్యని–భర్తలు ప్రేమాస్వదపు చూపుల్తో అభిషేకిస్తూ, అనురాగపు తివాచీపైన మెల్లమెల్లగా అడుగులేయిస్తూ, పుట్టబోయే పాపాయి గురించి అందమైన, జలతారు ఊహలల్లుకుంటూ, ఉల్లాసంగా కాలక్షేపం చేయక ఆమెని పుట్టింటికి తోసేసి, తను ఊరు మీదపడి బలాదూర్ తిరుగుతాడు మగవాడు. ఇదే న్యాయం..ధర్మం?

ఆ సమయంలో, ఒకరోజు రాత్రి 9 గంటలకు మా ఇంటి ఫోన్ మోగింది.

"మిస్టర్ సాగర్! మీకో 'ట్రబులి'వ్వక తప్పడం లేదు. ఐయాం సారీ..."మా డైరెక్టర్‌గారు చెప్పారు.

"పర్లేదు సార్! విషయం చెప్పండి"

"మీరీరాత్రికే టూర్ వెళ్ళాలి.."

"ఎక్కడికి సార్?" "జగ్గయ్యపేట.."

"దేనికి సార్..? "అక్కడ ప్రియాంక సిమెంట్ ఫ్యాక్టరీలో పెద్ద ఏక్సిడెంట్ జరిగినట్లు 'రిపోర్టం'దింది. నాకు మీ పరిస్థితి తెలుసు. అయినా, మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నానంటే, మీ రర్థం చేసుకోగలరనుకుంటాను.." అన్నారు మా డైరెక్టర్ గారు.

"తప్పకుండా సార్! ఈ బాధ్యతని నేను స్వీకరిస్తున్నాను..."

"థాంక్యూ సాగర్" ఆయన సంతోషంగా ఫోన్ పెట్టేశాడు. ఇప్పుడు నాకు విజయ పర్మిషన్ కావాలి. ఈ పరిస్థితిలో ఆమెని ఒంటరిగా వదిలి, వెళ్ళాలని లేదు. కాని, తప్పదు. ఆమెని ఎలా ఒప్పించడమా? అనుకుంటూ, విషయం చెప్పాను. ఆమె సంతోషంగా అంగీకరించింది.

"వ్యక్తిగతం, విధినిర్వహణ, జీవితంలో ఈ రెండూ ముఖ్యమైనవే. వెళ్ళిరండి" అనంటూ, మీ రొచ్చాకనే నా 'డెలివరీ' జరుగుతుంది. నిశ్చింతగా పని పూర్తి చేసుకొని, రండి "ఆల్ ది బెస్ట్.." అంది.

జగ్గయ్యపేటలో బస్సు దిగ్గానే, కంపెనీ యాజమాన్యం వారు నాకు ఘనంగా స్వాగత, సత్కారాలు పలకడానికి సిద్ధంగా వున్నారు.

"నాకు ఇలాంటివి నచ్చవు" అన్నాను. వాళ్ళు నా కోసం ఓ ఏ.సి.కారును తెచ్చిపెట్టారు.

"నాకు ప్రభుత్వం 'ట్రావెలింగ్ అలవెన్సు' ఇస్తుంది. నాకు మీ సౌకర్యాలు అవసరం లేదు" చెప్పి, నా సొంత ఏర్పాట్లతో 'ప్లాంట్' దగ్గరకు వెళ్ళాను.

పాపం, ప్రమాదంలో గాయపడి, కాళ్ళు, చేతులు పోగొట్టుకొని, వికలాంగులైన 'వర్కర్లని' చూసి–నా గుండె ద్రవించింది. వాళ్ళకి న్యాయంగా దక్కాల్సిన 'వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్' కూడా దక్కనివ్వకుండా, ముక్కుబడిగా పదో, పరకో పారేసి, ఏవేవో ప్రలోభాలతో నన్ను లొంగదీసుకొని, తమకి అనుకూలంగా 'రిపోర్టు' చేయించుకోవాలని యాజమాన్యం ఎత్తుగడ.

"మీరు నిజంగా అమాయకులే సార్! ఈ ఎండలో 'లాడ్జి'రూంలో మందు, విందు, మజాల పొందులో మునిగి తేల్తూ, రిపోర్టు మీద సంతకం చేసెయ్యండి సార్.." మేనేజర్ హితబోధ ప్రారంభించాడు.

"ఎక్కువ మాట్లాడితే మీ సంస్థ పర్మినెంటుగా మూతబడుతుంది జాగ్రత్త.."నా హెచ్చరికకి అతను నోరుమూసాడు.

సాయంత్రం ఆరు గంటలకల్లా–నేనే స్వయంగా సమగ్రమైన నివేదికని తయారు చేశాను. పిల్లా, పాపల్తో అక్కడికొచ్చిన వర్కర్ల కుటుంబాలు–'దండాలు దొరా..' అంటూ కృతజ్ఞతలు తెల్పారు నాకు. వాళ్ళకి తగు న్యాయం చేకూర్చినందుకు నాకు ఆనందంగా వుంది.

'హోటల్ 'రూం'కి చేరుకుని, కాసేపు విశ్రాంతి తీసుకున్నాను. చెప్పలేనంత అలసటగా వుంది. ఇప్పుడు మళ్ళీ హైద్రాబాద్‌కి ప్రయాణం చేసే వోపిక లేదు. విజయకి 'ఫోన్'చేసి చెప్పాను–ప్రొద్దుటే బయల్దేరి, వస్తానని.

చిరు జల్లులతో వాతావరణం చలి, చలిగా వుంది. అల్పపీడన ప్రభావం.

వేణ్ణీళ్ళ స్నానంతో బడలిక పూర్తిగా తొలగితే, రుచికరమైన 'చికెన్ బిర్యానీ'తో ఒంట్లోకి సరికొత్త శక్తి, ఉత్సాహం ప్రవేశించాయి. అప్పుడు నా మనసు విజయ సమక్షాన్ని ఆకాంక్షించింది. ఆమె సన్నిధిలో ఎంత సమయమైనా ఇట్టే గడిచిపోతుంది. ఎంత చక్కగా కబుర్లు చెబ్తుందో మా విజ్జీ! ఆమె తోడు లేకుండా ఒంటరిగా ఈ రాత్రి గడపడం ఎలా? అన్నది నాకో పెద్ద సమస్యై కూర్చుంది.

మంచినీళ్ళ జగ్‌తో వచ్చిన బాయ్ నడిగేను–ఊళ్ళో ఆడుతున్న సినిమాల గురించి.

"రంగీలా.."చెప్పాడు. నాలో ఉత్సాహం కదిలింది.

రొమాంటిక్ రంగీలా–రెండుసార్లు చూసేను అప్పటికీ. అయినా, మళ్ళీ చూడొచ్చు. వెంటనే బయల్దేరాను. 'హౌస్‌ఫుల్' బోర్డు కన్పించేసరికి–బోల్డంత నిరాశ పడ్డాను. ఆ సినిమా చూడ్డం కోసం మనసప్పటికే 'ప్రిపేరై' పోయింది. ఏం. చేయాలో పాలుపోక, అలాగే నిల్చుండిపోయాను.

వేరే సినిమా చూడ్డానికి, వెనక్కి తిరిగి రూంకి వెళ్ళడానికి మనసొప్పుకోలేదు.

అప్పుడు...నా కళ్ళని 'జిగేల్'మనిస్తూ, మెరుపు మెరిసినట్లుగా 'ఆమె' కన్పించింది. వయసులో వున్న సొగసుగత్తె అద్భుతమైన సౌందర్యం. అసాధారణమైన ఆకర్షణ. సునంపన్నమైన అవయవ సంపద.

ఆమె చేతిలో సినిమా టిక్కెట్లు కన్పించడంతో, నాలో ఆశ రేకెత్తింది. ఆమె దగ్గరకు వెళ్ళి, మర్యాదగా, 'మేడం' అని పిల్చాను. ఆమె కళ్ళలో విస్మయం–విశ్వరూపం

దాల్చింది. ఆమె వదనంలో చక్కదనం, ప్రశాంతత.. నన్ను ముగ్ధుణ్ణి చేస్తున్నాయి! ఆ ముద్దుమోములో ఏదో సమ్మోహనశక్తి వుంది.

"ఏవండీ! నాకో టిక్కెట్టు కావాలి. ఇవ్వడానికి కుదురుతుందా?"అనడిగాను అభ్యర్థనగా.

"నేను టిక్కెట్లు 'బ్లాక్'లో అమ్ముతున్నాను.."

"పర్లేదు. ఎంతివ్వాలో చెప్పండి.." ఉత్సాహంగా పర్సు తీశాను.

"ఇరవై.." అందామె. నేను సరికొత్త నోటిచ్చి, ఆమె దగ్గర్నుంచి టిక్కెట్టు తీసుకున్నాను. అప్పుడు నాకు తగిలిన ఆమె చేతి స్పర్శకి ఒళ్ళు ఝుళ్ళుమంది. ఉత్తేజం కలిగింది.

"ఇంకో టిక్కెట్టు ఏం చేస్తావు?"

"ఎవరన్నా సింగిల్‌గా వస్తే అమ్ముతాను. కష్టమే అమ్ముడుపోవడం. మీ మాట కాదన్లేక ఇచ్చానుగాని, ఆ రెండు టిక్కెట్లు ఏ పడుచుజంటకో అమ్మితే–నా పనీ ముగిసేది, వాళ్ళూ ఎంచక్కా ఎంజాయ్ చేసేవాళ్ళు.."అంది కొంటె కవ్వింపుని కాటుక కళ్ళలోంచి రువ్వుతూ.

నేను చొరవగా,–"ఇప్పుడు మటు కేమయింది? ఇంకో ఇరవై ఇస్తా, ఆ టిక్కెట్టు నాకివ్వు. అది నీకోసం.నువ్వు నాతో సినిమాకొచ్చావనుకో–మనం జంటగా సినిమాని భలే 'ఎంజాయ్' చెయ్యొచ్చు"అన్నాను.

"అలాగే.."అందామె నిస్సంకోచంగా.

నేను సినిమా చూస్తూ, ఆమె చేతిని నా చేతిలోకి తీసుకున్నాను. ఆమె ఏమీ అనలేదు. అల్లా అన్నేప్పి, నేను పిచ్చి చేష్టలేమీ చేయలేదు. ఆమె ఇచ్చిన స్వేచ్ఛని దుర్వినియోగం చేయకుండా నా సంస్కారం అడ్డుపడింది.

"తెరమీద ఊర్మిళ, నా పక్కన ఓ ఊర్వశి.." అన్నాను ఆమెతో, గుసగుసగా.

"నా పేరదేం కాదు.."

"మరి?"

"మీ కెందుకు?" "తెలుసుకోకూడదా..?" "దానివల్ల ప్రయోజనం?" "ఉండదని ఎందుకనుకుంటున్నావ్?"

"నా కంత ఆశల్లేవు బాబూ! నేనొక మామూలు ఆడదాన్ని. ఒకవేళ మీరు నన్నెప్పుడన్నా తల్చుకుంటే–'ఆమె' అని గుర్తు చేసుకోండి."

అంటూ తన గురించి వివరాలేమీ చెప్పకుండా దాటవేసింది.

'ఇంటర్వెల్'లో కూల్‌డ్రింక్స్ తాగేం' సినిమా ముగుస్తుంటే 'థాంక్స్' చెప్పానామెకు. "ఎందుకు చెబుతున్నారో తెలుసుకోవచ్చా?" అనడిగింది. "అపరిచితుడివైనా, నమ్మి నావెంట సినిమాకొచ్చావు..చక్కటి కంపెనీ ఇచ్చావు"

"ఆ మాకొస్తే, నేనే మీకు కృతజ్ఞురాలిని, బాబూ! మీ ప్రవర్తన–మేలిమి బంగారం, మీ ఆవిడ చాలా అదృష్టవంతురాలు.."అంది.

"నాకు పెళ్ళయినట్లు ఎవరు చెప్పారు?"

"కొన్ని, కొన్ని సంగతులు, చెప్పకుండానే గ్రహించడం–మా ఆడవాళ్ళకి దేవుడిచ్చిన వరం.." అంటూ, అపరిచితులైనా, మీరు నాతో మాట్లాడిన మొదటి మాటకే మీ మీద గురి, గౌరవం ఏర్పడ్డాయి. నన్ను 'మేడం' అన్నారు. ఏవండీ..అంటూ మర్యాదగా పిల్చారు. నా జీవితంలో ఇంతవరకూ అలాంటి పిలుపు నెరగను.." అని చెప్పింది.

సినిమా అయిపోయాక, ఇద్దరం చెయ్యి, చెయ్యి కలిపి నడుస్తున్నాం జంటగా.

ఆమె ఒంటికి తెల్లచీర చక్కా అమిరింది. ఒంపుసొంపులు ప్రస్ఫుటమవుతున్నాయి. తల్లో పూలు లేకపోవడం నాకేం నచ్చలేదు. దారిపక్కనే వున్న కుర్రాడి దగ్గర నాలుగు మూరల విరజాజులు కొన్నాను. ఆమె వెంటనే వాటిని జడలో తురుముకొంది. ఇప్పుడామె అందం మరింత ఇనుమడించింది.

"ఏయ్ పిల్లా! ఈ రాత్రికి నాతో వుండిపోకూడదు..?" అనడిగేను. ఆమె నా కళ్ళలోకి లోతుగా చూసింది. కల్మషం, కల్లాకపటం లాంటివి కన్పించక పోబట్టేమో, వెంటనే సరేనంది.

స్వతహాగా నేను చాలా మర్యాదస్తుణ్ణి. ఆడవాళ్ళ విషయంలో సింగిల్ రూం, సింగిల్ బెడ్.

రాత్రి పన్నెండు గంటల సమయం. పరిసరాలన్నీ ప్రశాంతంగా వున్నాయి. వాతావరణంలో తేమశాతం చాలా ఎక్కువగా వుండడం వల్ల చలి..ఒకటే చలి..వొణికించేస్తోంది. 'ఫాన్' వేసే అవసరం కూడా లేదు.


ఆమె కిటికీ దగ్గర నిలబడి, బయటకు చూస్తోంది. నేను దగ్గరగా వెళ్ళి, భుజాలమీద చేతులేసి–"ఏం చూస్తున్నావు? అంతా చీకటేగా.." అన్నాను.

"అవును. నా బ్రతుకులాగే.." అంది.

"ఇదిగో అమ్మాయి! పేరడిగితే చెప్పలేదు. కనీసం, మీ కుటుంబం గురించైనా తెలుసుకోవచ్చా..?"

ఆమె ఒంటికి తెల్లచీర చక్కా అమరింది. ఒంపుసొంపులు ప్రస్ఫుటమవుతున్నాయి. తల్లో పూలు లేకపోవడం నాకేం నచ్చలేదు. దారి పక్కనే వున్న కుర్రాడి దగ్గర నాలుగు మూరల విరజాజులు కొన్నాను.

ఆటోమేటిక్ టాయ్ రివాల్వర్



MARSHAL ZORO
Rs. 175/-
పోస్టల్ ఛార్జీలు అదనం

50 షాట్లు ఉచితం

BULLET ZORO
Rs. 270/-
పోస్టల్ ఛార్జీలు అదనం

★ లైసెన్స్ అవసరం లేదు
★ పిల్లలకు అపూర్వమైన బహుమతి
★ మహిళలకు ఆత్మ రక్షణ కొరకు

మార్షల్ జోరో మరియు బుల్లెట్ జోరో తుపాకులు మీకు పూర్తి రక్షణ నిస్తాయి. పిక్‌నిక్‌ల కొరకు, డ్రామాలలో, షూటింగ్‌లకు ప్రయాణాలలో మరియు జంతుల బారినుండి రక్షించుకొనుటకు పొగలు విరజిమ్ముతూ ప్రేలే తుపాకి వెంటనే మీ ఆర్డరులను పంపించండి.

PRAGATHI TRADERS (A/3)
(P0) MAIRA BARITH(GAYA)

"చెప్పడానికేముంది సార్? మా అయ్య ఓ తాగుబోతు సచ్చినోడు.. వాడి పాపం పండి, ఈ మధ్యే లారీగుద్ది, చచ్చాడు. మా అమ్మ, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు..వీళ్ళందరికీ ఇప్పుడు నేనే దిక్కు..."

"నువ్వు చదువుకున్నావా..?" "టెంత్.." చెప్పింది.

"పాసయినావా?" "ఎయిటీ సెవెన్ పర్సెంట్.."

నేను నిరుత్తరుడినైనాను. మహిళల సంక్షేమం, అభివృద్ధి అంటూ, స్త్రీలకి అది చేశాం, ఇది చేశాం..అంటూ లక్షలకి లక్షలు డబ్బు ఖర్చుపెట్టి, ఆర్భాటంగా ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వాలు–సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమిది. ఈ దేశానికి మేధావుల అవసరం ఎంతైనా వుంది. కాని, నాయకుల 'స్వార్థం' వలన–ఇలాంటి వజ్రపు తునకలు ధూళిలో కలిసి, నిరుపయోగమై పోతున్నాయి. ఏ డాక్టరో, ఇంజనీరో కావలసిన ఈ అమ్మాయి, బ్రతుకు తెరువు కోసం 'బ్లాక్'లో సినిమాటిక్కెట్లమ్ముకుంటూ, పోరాటం సాగిస్తోంది.

"విజ్జీ! 'ఫ్లాష్‌బాక్' అయిపోయింది. "నేను..ఆమె.. ఒక చలిరాత్రి.."ఇది మా కథ. మళయాళం సినిమా తెలుగు అనువాదంలా ఉన్నా–బూతు లేని నీతికథ మాది.. అన్నాను విజయతో

"ఆ రాత్రి మీరిదద్దరూ నిద్రపోలేదా?"

"డొంకతిరుగుడొద్దు. మనసులో డౌట్స్ పెట్టుకుంటే –ఆరోగ్యం చెడుతుంది. డైరెక్టుగా అడగలేక అవస్థ పడుతున్నట్లున్నావు..సర్లే.నేనే చెప్తాను.

మేం నిద్రపోకుండా, ఒకే మంచంలో, పక్కపక్కనే పడుకొని, కబుర్లు చెప్పకున్నాం.

అలాగని, మేం పూర్తిగా మడి గట్టుకున్నామని మభ్య పెట్టను.సున్నితమైన చుంబనం, సుతిమెత్తని కౌగిలి బంధనం.. ఇలాంటివి జరిగినా అది కాంక్షతో, కామోద్రేకంతో కాదు. ఆడ, మగ ఒక గదిలో గడిపినంత మాత్రన–వారి మధ్య శారీరక సంబంధం ఏర్పడి తీరాలనేం లేదని మేం నిరూపించాం.



తెల్లవారింది...ఆమె బస్టాండ్‌కొచ్చి, నాకు వీడ్కోలు చెప్పింది..'విజ్జీ!ఒక్కటి మాత్రం నిజం. అర్థం చేసుకోగల్గిన వాళ్ళకి ఆ రాత్రి, ఆ నాలుగ్గోడల నడుమ, మా ఇరువురి మధ్య ఏ సంబంధమూ ఏర్పడలేదు. అనుమానించే వాళ్ళకి, వక్రబుద్ధితో చూసేవాళ్ళకి నేను చెప్పేదేం లేదు. దేవుడు సృష్టించిన మనుషుల మధ్య సంబంధాలు కొన్ని మన ఊహకందనివి వుంటాయి..."

మామూలుగా అయితే ఈ కథకి ఇక్కడే ముగింపు వుండాలి. కాని, మరో నాలుగురోజులకి నాకో కబురు తెలిసి, మనసులో కల్లోలం రేపింది. మా వారసుడి 'బారసాల' ఘనంగా జరిపే ప్రయత్నంలో వున్నాము. ఆ రోజు మా పెద్దబావమరిది పెనుగంచిప్రోలు నుంచి నాకు 'ఫోన్' చేశాడు.

"ఇంకా అక్కడే కూర్చున్నావేమిటయ్యా? మేనల్లుడి 'ఫంక్షన్'కి ఏర్పాట్లు చూసుకోవడానికి రావా? అనడిగాను.

"రేపు బయల్దేరి, సకుటుంబంగా వస్తున్నాం, బావ గారూ.." చెప్పాడతను.

"ఏం..ఈవేళ మంచిరోజు కాదా?"

"అదేం లేదండీ. ఈ రోజు జగ్గయ్యపేట బంద్ జరుగుతోంది. బస్సులు తిరగడం లేదు..

"ఏంటో కారణం...?"

'ఆ...ఏముంది! ఎర్రగా, బుర్రగా వుండే ఓ పిల్లని మా ఎస్.ఐ.గారు మనసుపడి, మానభంగంచేసి, ఆ తర్వాత ప్రాణం కూడా తీశాడు. మహిళాసంఘాలు ఆందోళన జరుపుతున్నాయి.."

'పాపం ఎవరో ఆ అభాగ్యురాలు?'

"సినిమా హాల్స్ దగ్గర 'బ్లాకు'లో టిక్కెట్లు అమ్ముతూ ఉంటుంది బావగారూ.."అప్పుడే నా మనసు విలపించడం ప్రారంభించింది. విపంచి మీద ఎవరో విషాద స్వరం పలికిస్తూ, ఆవేదనా రాగాన్ని ఆలపిస్తున్నారు.

